

ప్రత్తిపాడు వైసిపి సమన్వయకర్తగా గిరిబాబు


ముద్రగడ గిరిబాబు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్తగా వైసిపి నాయకుడు ముద్రగడ పద్మనాభం తనయుడు ముద్రగడ గిరిబాబును వైసిపి అధినేత వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. ముద్రగడ గిరిబాబు 20 ఏళ్ళగా తన తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ రాజకీయాల్లో తన తండ్రి వెంట ప్రయాణించారు. ఉన్నత చదువుల కోసం లండన్ వెళ్లి ఎంఎస్ పూర్తిచేసిన ఆయన స్వదేశానికి తిరిగి వచ్చి తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్నారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ తన తండ్రి ముద్రగడ పద్మనాభంపై నమ్మకంతో తనను నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించినందుకు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తానన్నారు.

ప్రచారానికి తెర

- 5న టీచర్స్ ఎంఎల్‌సి పోలింగ్
- వ్యూహ ప్రతివ్యూహాల్లో అభ్యర్థులు
- బరిలో పిడిఎఫ్ అభ్యర్థిగా గోపిమూర్తి


తాళ్లపూడిలో గోపిమూర్తి తరుపున ప్రచారం చేస్తున్న నాయకులు


ప్రచారం ముగియడంతో ఉండ్రాజవరంలో మద్యం షాపును మూసేస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నిక ప్రచారానికి మంగళవారం సాయంత్రం 5 గంటలతో తెర పడింది. ప్రచారం ముగియడంతో వ్యూహ ప్రతివ్యూహాల్లో అభ్యర్థులు ఉన్నారు. ఈనెల 5న పోలింగ్ జరుగనుంది. ఆ రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. గతంలో పిడిఎఫ్ ఎంఎల్‌సిగా ఉన్న షేక్ సాబ్జీ అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. మొత్తం ఆరుగురు అభ్యర్థులు ఈ ఎన్నికల బరిలో నిలిచారు. సాబ్జీ స్థానంలో పిడిఎఫ్ అభ్యర్థిగా బొర్రా గోపిమూర్తి పోటీలో ఉన్నారు. మరో ఐదుగురు స్వతంత్రంగా పోటీ చేస్తున్నారు. వీరిలో రామచంద్రాపురం మండలం ద్రాక్షారామం గ్రామానికి చెందిన గంధం నారాయణరావుకు వైసిపి నేతలు కొందరు పరోక్షంగా మద్దతుగా ఉన్నారు. కూటమి సర్కారు ఎవరికీ మద్దతు ఇవ్వడం లేదు.

ప్రత్యేక క్యాజువల్ లీవు

తూర్పు, పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గానికి జరునున్న ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఓటర్లుగా ఉన్నవారికి పోలింగ్ రోజున స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేస్తూ ఎన్నికల అధికారి, కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి ఆదేశాలు జారీ చేశారు. ప్రయివేట్ సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా సంబంధిత యాజమాన్యాలు తగు వెసులుబాటు కల్పించాలని ఆదేశించారు. విధులకు ఒక గంట ఆలస్యంగా హాజరైయ్యేందుకు లేదా షిఫ్టల అడ్జస్ట్ మెంటు లేదా కొద్ది సమయం విధుల నుంచి వెళ్లి వచ్చేందుకు అనుమతించాలని స్పష్టంగా పేర్కొన్నారు. పోలింగ్ జరిగే కార్యాలయాలు, విద్యాసంస్థలకు 4, 5 తేదీల్లో, కౌటింగ్ ప్రక్రియ నిర్వహించే భవనాల్లోని ఈ నెల 9న సెలవు దినాలు ప్రకటిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

చివరి రోజు జోరుగా ప్రచారం

చివరి రోజు కావడంతో అభ్యర్థులు జోరుగా ప్రచారాన్ని నిర్వహించారు. పిడిఎఫ్ అభ్యర్థిగా ఉన్న గోపిమూర్తి సుడిగాలి ప్రచారం చేశారు. ఆయన మద్దతు దారులు ఉపాధ్యాయులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. మొదటి నుంచి ఉద్యమాల్లో ఉన్నానని, తనను గెలిపించడమే మాజీ ఎంఎల్‌ఎ షేక్ సాబ్జీకి ఇచ్చే నిజమైన నివాళి అంటూ గోపిమూర్తి ప్రచారం సాగించారు. తనను గెలిపిస్తే ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలపై పోరాడతానని తెలిపారు. తాళ్లపూడిలో యుటిఎఫ్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈనెల 5న జరిగే టీచర్స్ ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రతి ఓటరు మొదటి ప్రాధాన్యత ఓటును బొర్రా గోపిమూర్తికి వేసి గెలిపించాలని యుటిఎఫ్ నాయకులు ప్రచారం నిర్వహించారు. సాబ్జీ ఆశయాలు నెరవేరాలంటే బొర్రాను గెలిపించాలని కోరారు. మండలంలో గల 61 మంది ఓటర్లను ఇంటింటికీ వెళ్లి కలిసి ఓట్లు అభ్యర్థించారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు: కలెక్టర్

డిసెంబర్ 5న జరిగే ఉమ్మడి తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నిక ప్రక్రియ స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంఎల్‌సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల ఏర్పాట్లపై డిఆర్‌ఒ జి.వెంకటరావు, ఆర్‌డిఒలతో కలిసి అన్ని మండలాల తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ పోలింగ్ రోజున అనుసరించాల్సిన విధానం, వెబ్ కాస్టింగ్, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్‌కి తరలించడం, రిసెప్షన్ సెంటర్లు సెక్టార్, రూట్ అధికారాలు, పోలీస్ బందోబస్తు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు వంటి ఏర్పాట్లపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. డిసెంబర్ 5వ తేదీ పోలింగ్ ప్రారంభం నుంచి చివరి వరకు ఎటువంటి తప్పులకు తావులేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నిక జరిగేందుకు కృషి చేయాలన్నారు. మొత్తం ఐదుగురు పోటీలో ఉన్నారని, కాకినాడ జిల్లాలో 22 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ సిబ్బందికి కాకినాడ మెక్లెరెన్ పాఠశాల వద్ద, పెద్దాపురం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో 4వ తేదీ ఉదయం 9:00 గంటల నుంచి పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ మొదలవుతుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోని వెబ్ కాస్టింగ్ విధానంలో పోలింగ్ నిర్వహిస్తామన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను జెఎన్‌టియుకెలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు సురక్షితంగా తరలించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ ఎన్నికల విభాగం ఉప తహశీల్దార్ ఎం.జగన్నాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల వివరాలు

జిల్లా పేరు	పోలింగ్ బూత్‌లు	ఓటర్లు
కాకినాడ	22	3,418
తూర్పు గోదావరి	20	2,990
కోనసీమ	22	3,296
ఎఎస్ఆర్	12	637
పశ్చిమ గోదావరి	20	3,729
ఏలూరు	20	2,667
మొత్తం	116	16,737


అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ షాన్ మోహన్

తనిఖీలను సమర్ధవంతంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - కాకినాడ

పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై తనిఖీలను సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎస్‌పి విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాతో కలిసి పౌర సరఫరాలు, పోలీసు అధికారులతో వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యాన్ని ఎలా తనిఖీ చేయాలి? శాంపిల్ ఎలా తీయాలి? దానిని ఎలా పరీక్షించాలి? రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని పిడిఎస్ బియ్యంగా మార్చడంలో ఉన్న దశలను, రైస్ మిల్లుల నుంచి బియ్యం ఎన్ని రకాలుగా మార్కెట్ లోకి వస్తున్నాయి? అక్రమాలు గుర్తిస్తే ఏవిధంగా కేసు నమోదు చేయాలి? మిల్లర్ల నుంచి తీసుకున్న బ్యాంకు గ్యారంటీలు, తనిఖీల్లో భాగంగా ఎగుమతిదారుల నుంచి తీసుకున్న బిల్లులు వంటి అంశాలపై పౌరసరఫరాల టెక్నికల్ సిబ్బంది పోలీసు అధికారులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ బియ్యం రవాణా, రీసైక్లింగ్ బియ్యాన్ని గుర్తించేందుకు చేపట్టనున్న తనిఖీలను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ఇందుకు ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న బియ్యం అక్రమ రవాణా, రీసైక్లింగ్ నిరోధించెందుకు పిడిఎస్ బియ్యం తయారి, పంపిణీ, రవాణాలోని వివిధ దశలపై అధికారులు సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలని ఆదేశించారు. ఈ వర్క్ షాప్‌లో పౌరసరఫరాల సంస్థ డిఎం ఎం.దేవులానాయక్, ఇన్‌ఛార్జ్ డిఎస్‌ఒ టి.లక్ష్మీప్రసన్నదేవీ, డిఎస్‌పి రఘువీర్‌విష్ణు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అనువైన వాతావరణంలో కోతలు కోయాలి

ప్రజాశక్తి - పిఠాపురం

ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అనువైన వాతావరణంలో వరి కోతలు కోయాలని వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్‌కుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని జల్లూరులో పొలం పిలుఃస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాన్ కారణంగా వరి కోతలను వాయిదా వేసుకున్న రైతులు అనువైన వాతావరణాన్ని పరిశీలించుకుని కోతలు కోయాలని అన్నారు. ప్రభుత్వ మద్దతు ధర సాధారణ రకం క్వింటాల్‌కు రూ.2300, గ్రేడ్-ఎ క్వింటాల్‌కు రూ.2320 కన్నా తక్కువ రేటుకు ధాన్యాన్ని అమ్ముకోవద్దన్నారు. ధాన్యంలో తేమ శాతం 17 కంటే ఎక్కువ ఉంటే క్వింటాల్‌కి కేజీ కటింగ్ చేస్తారన్నారు. రైతులు అందరూ ముందస్తు రబీ పంటను వేసేందుకు సిద్ధంగా ఉండాలని, డిసెంబర్ నెల ఆఖరిలోపు వరి నాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. తద్వారా వేసవికాలంలో అపరాల సాగుకు అవకాశం ఉంటుందన్నారు.కౌలు రైతులు తప్పని సరిగా రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. అప్పుడే వ్యవసాయ శాఖ నుంచి వచ్చే అన్ని పథకాలకు అర్హత పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ పిడి జోతిర్మయి, ఎడిఎ పి.స్వాతి, మండల వ్యవసాయాశాఖధికారి అచ్యుతరావు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, జనసేన నాయకులు వెన్న జగదీష్, రైతులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న నిర్వాహకులు

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎస్.విజయబాబు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక నంది వీధిలో రిటైర్డ్ తహశీల్దార్ కరోతు సత్యనారాయణ భాగస్వామ్యంతో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిపోతున్న కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలను నాటడమే శరణ్యం అన్నారు. మొక్కల నాటడం వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. శుభ, అశుభ కార్య క్రమాలకు వేడుకలకు ప్రత్యేకంగా ఒక్కో మొక్క నాటడం అలవాటుగా మార్చుకోవాలని ఆయన కోరారు. పాఠశాలల విద్యార్థులు నిర్వహించుకునే పుట్టిన రోజు వేడుకలను పురష్కరించుకుని మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు, కార్యదర్శి గోళ్ళ నాగేశ్వరరావు, తిరగటి సత్యనారాయణ, కోట శ్రీనివాస చక్రవర్తి, తాళ్లూరి గొల్లాజీరావు, వెల్లంపల్లి రాజా, రౌతు సహదేవుడు, నారాయణరావు, జోగా నిత్యానందం, సిరి ఫుడ్స్ కృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా వికలాంగుల దినోత్సవం

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని జిల్లాలోని పలు కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగులకు రుణాల పంపిణీతోపాటు, గత వారం రోజులుగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేసి, సత్కరించారు.

ప్రజాశక్తి- యంత్రాంగం

పెద్దాపురం స్థానిక మెప్మా భవనంలో ఐదుగురు వికలాంగులకు బ్యాంకు రుణాలను పంపిణీ చేశారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి అధ్యక్షతన జరిగిన వికలాంగుల దినోత్సవ సభలో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ బి.ప్రియంవద పాల్గొని మాట్లాడారు. ఐదుగురు వికలాంగులకు రూ.2.50 లక్షల రుణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఎంఎం భ్రమరాంబ, టిఐబిఎల్. అనంతలక్ష్మి, మెప్మా సిఒలు దేవి, నర్గీస్, ఆర్‌పిలు పాల్గొన్నారు. అలాగే స్థానిక భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీలలిత, తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, డివైఇఒ ఇ.ప్రభాకర శర్మ, ఎంఇఒ చౌదరి పాల్గొన్నారు. **కాజులూరు** స్థానిక భవిత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఎంఇఒ పి.జాన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివకుమార్, చేయూత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం. రవికుమార్, స్థానిక ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం జె.శామ్యూల్ బెన్‌హర్, పల్లిపాలెం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మీరా సాహెబ్, ఎంపిటిసి సభ్యులు బాపూజీ పాల్గొని మాట్లాడారు. వినికిడి లోపంతో ఉన్న చిన్నారులకు స్పీచ్ థెరపీ మెషీన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్‌టి టీచర్స్ జయప్రకాష్‌రెడ్డి, శివ, చేయూత ఆర్థిక కార్యదర్శి చింతా నారాయణమూర్తి, ఫిజియో థెరపీ ట్రైనర్ సిహెచ్.మాధురి పాల్గొన్నారు. **సామర్లకోట** స్థానిక భవిత విద్యాకేంద్రంలో జరిగిన కార్యక్రమం ఎంఇఒ-2 పి.పుల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.హిమామహేశ్వరి పాల్గొని మాట్లాడారు. భవిత కేంద్రం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తోట గోపాలకృష్ణ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న బ్లైండ్ ఉపాధ్యాయుడు శివని సన్మానించారు. అక్షయ ఫౌండేషన్ అల్పాహారం అందజేశారు. లైన్స్ క్లబ్ ద్వారా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-1 వై. శివరామకృష్ణయ్య, జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ, లైన్స్ క్లబ్ మాజీ కార్యదర్శి కర్రి ఆదినారాయణ రెడ్డి, కోశాధికారి బడుగు బాబి, హైస్కూల్ హెచ్‌ఎంలు పాల్గొన్నారు. **గండేపల్లి** మండలంలోని మల్లేపల్లి భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఒ నాతి బుజ్జి, ఎంఇఒలు సిహెచ్.నాయక్, కె.వెంకటరెడ్డి పాల్గొన్నారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లీదండ్రులు పాల్గొన్నారు. **కరప** స్థానిక భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంఇఒ పి.సత్యనారాయణ పాల్గొన్నారు. హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎపి బాలల హక్కుల కమిషన్ సభ్యులు ఆదిలక్ష్మి పాల్గొన్నారు. వివిధ ఆటల పోటీలలో పాల్గొన్న వారందరికీ ఆదిలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందించారు. **జగ్గంపేట** స్థానిక స్త్రీ శక్తి భవనంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఒ చంద్రశేఖర్, సిఐ వైఆర్‌కె.ప్రసాద్, సిడిపిఒ పూర్ణిమ పాల్గొన్నారు. ఆటల పోటీలో పాల్గొన్న పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు ఆర్.స్వామి, సుబ్రహ్మణ్యేశ్వరరావు, భవిత స్కూల్ టీచర్ అప్పాన పెదకాపు, జి.కనకదుర్గ, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ హెచ్‌వి.దివ్యమేఘన, కందుల అచ్యుతరామారావు, విద్యార్థులు, తల్లీదండ్రులు పాల్గొన్నారు.


సామర్లకోటలో చిన్నారికి బహుమతి అందిస్తున్న ఎంపిడిఒ


పిఠాపురంలో చిన్నారికి పండు పంపిణీచేస్తున్న జడ్జ్ వాసంతి

పిఠాపురం స్థానిక భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా జడ్జి ఎ.వాసంతి పాల్గొని విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికలాంగులకు ఎటువంటి అత్యవసర సమస్యలు ఎదురైన వాటిని పరిష్కరించే దిశగా న్యాయశాఖ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ నారాయణదాసు, పిఠాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగ రాజారావు, న్యాయవాదులు ఎస్‌ఎం.అలీ, కె.సత్యవాణి, బి.ఈశ్వర్‌బాబు, కె.నూకరాజు, శ్రీనివాస్, పారాలీగల్ వాలంటీర్లు వాలంటీర్లు పాల్గొన్నారు. అలాగే స్థానిక భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం టి.రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు శ్యాంబాబు, కెటి.నారాయణదాసు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొండేపూడి శంకర్రావు, సిసిఆర్‌టి ప్రసాద్, భవిత సిబ్బంది పాల్గొన్నారు. **పెదపూడి** స్థానిక భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంఇఒ -1 సివివి.సత్యనారాయణ పాల్గొన్నారు. పిల్లలతో కేక్ కట్ చేయించి అందరికి స్వీట్లు పంపిణీ చేశారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం కె.శ్రీనివాసు, సత్తి వెంకటరెడ్డి, నాగేంద్రప్రసాద్, ఫిజియోథెరపీ డాక్టర్ పి.మారుతి. ఐఇడిఎస్ఎస్ ఉపాధ్యాయురాలు కల్ప, భవిత సెంటర్ ఉపాధ్యాయురాలు పి.జ్యోతి, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

899 మంది టీచర్ ఎంఎల్‌సి ఓటర్లు


ఆర్‌డిఒ శ్రీరమణి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈనెల 5 వ తేదీన పోలింగ్ జరిగే టీచర్ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి పెద్దాపురం డివిజన్ పరిధిలో 899 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని ఆర్‌డిఒ శ్రీ రమణి తెలిపారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ డివిజన్లోని 11 మండలాల్లో మండలానికి ఒకటి చొప్పున ఆయా మండలాల మండల పరిషత్ కార్యాలయాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. మండలాల వారీగా జగ్గంపేటలో 43 మంది, ఏలేశ్వరంలో 101 మంది, ప్రత్తిపాడులో 72 మంది, శంఖవరంలో 54 మంది, రౌతులపూడిలో 43 మంది, కోటనందూరులో 23 మంది, తునిలో 261 మంది, తొండంగిలో 61 మంది, కిర్లంపూడిలో 53 మంది, పెద్దాపురంలో 156 మంది, గండేపల్లిలో 32 మంది ఓటర్లు ఉన్నారన్నారు.

సామాజిక స్థలాలను పరిరక్షించాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

విలీన గ్రామాల్లో సామాజిక స్థలాలను పరిరక్షించాలని సిపిఎం నాయకులు కోరారు. మంగళవారం సిపిఎం రూరల్ మండల కమిటీ కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు, సభ్యులు చింతపల్లి అజేయ్‌కుమార్, ఎస్‌ఎంసి ఛైర్మన్ రచ్చా చంద్రశేఖర్ కలెక్టరేట్‌లో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 14 ఏళ్లుగా విలీన గ్రామాల్లో పాలకవర్గాలు లేకుండా అధికారుల పాలన సాగుతుందన్నారు. ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు ఉన్నా సామాజిక స్థలాల ఆక్రమణలను నిలువరించడంలో విఫలం అవుతున్నారని అన్నారు. తూరంగి పంచాయతీ పరిధిలోని అల్లూరి సీతారామరాజు కాలనీలో సర్వే నెంబర్ 217/26 లో ఉన్న సామాజిక స్థలంలో పార్క్, వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులు జరుగుతుంటే, మరోపక్క ఆ స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. తక్షణమే ఆక్రమణలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి, అందుకు అనుగుణంగా కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

చట్టాలపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక నెహ్రూ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి.సునీత ఆధ్వర్యంలో విద్యార్థునులకు చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ పూర్ణిమ గుడ్ టచ్, బ్యాడ్ టచ్, స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ, సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్‌లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మరియు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మండల విద్యారంగంపై సమీక్ష

ప్రజాశక్తి - కరప

మండలంలోని విద్యారంగానికి సంబంధించిన సమస్యలపై ఎంఇఒలు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మంగళవారం స్థానిక చంద్రన్న సమావేశం మందిరంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో మండలంలోని 65 పాఠశాలలకు చెందిన హెచ్‌ఎంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒలు కెబి.కృష్ణవేణి, సత్యనారాయణ మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్, అపార్ పురుగతి, అకడమిక్ విషయాలపై సమీక్షించారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

ప్రజాశక్తి - గండేపల్లి


మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సూరం పాలెంలో ఎస్‌ఐ యువి.శివనాగబాబు ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సైబర్ నేరాలు, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్‌రావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు రాజేంద్రప్రసాద్ జయంతి

ప్రజాశక్తి - జగ్గంపేట

భారతదేశ ప్రథమ రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ జయంతిని స్థానిక డిఎన్‌టి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు పాల్గొని బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్కూల్ విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండపాక అప్పన్న దొర, ఫిజియోథెరపీ క్లినిక్ డాక్టర్ శ్రీరామ్‌మూర్తి, అలమండ తాతారావు, పడాల చంటిబాబు పాల్గొన్నారు.

కార్టూన్ 'నిజం'



నీటి సంఘాల ఎన్నికల నిర్వాహణపై శిక్షణ


తాళ్లరేవులో మాట్లాడుతున్న ఎఇఇ అనూష

ప్రజాశక్తి - తాళ్లరేవు, గొల్లప్రోలు

సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వాహణపై అధికారులు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమం జరిగింది. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ శిక్షణలో తహశీల్దార్ పి.త్రినాథరావు, ఇరిగేషన్ ఎఇఇ అనూష పాల్గొని ఎన్నికల నిర్వాహణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. మండలంలో ఇంజరం, లచ్చిపాలెం, పి.మల్లవరం, కోరంగి, నీలపల్లి, పోలేకుర్రు, పటవల సాగు నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఒక్కో సంఘంలో 12 మందిని టిసి సభ్యుల ఎన్నిక జరుగుతుందన్నారు. 7 సంఘాల పరిధిలో 11, 985 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని చెప్పారు. అయితే పటవల నీటి సంఘం జగన్నాథగిరి ఇరిగేషన్ సెక్షన్ పరిధిలోకి వెళుతుందని, కాబట్టి ఆరు సంఘాలకే ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ శిక్షణలో తుని ఇరిగేషన్ ఎఇఇ మహేష్‌కుమార్, ఆర్‌ఐ రామకృష్ణ, సిబ్బంది పాల్గొ న్నారు. అలాగే గొల్లప్రోలులోని వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఎన్నికల సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కెవివి.సత్యనారాయణ మాట్లాడుతూ గొల్లప్రోలు పట్టణ, మండల పరిధిలోని 20 సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. 5 వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందన్నారు. ఈ సమావేశంలో ఆథరైజర్ ఆఫీసర్లు జిఇ.శ్రీనివాస్, పద్మజ, డిప్యూటీ తహశీల్దార్, ఎఎస్‌ఒ, సిబ్బంది పాల్గొన్నారు.


చిన్నారి తండ్రికి ఆర్థిక సాయాన్ని అందిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

బాలుని వైద్యానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న బాలుడికి భరోసా ఫౌండేషన్ ఆర్థిక సాయాన్ని అందించింది. మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన మత్స్యకారుడు ఉమ్మిడి లోవరాజు నాలుగేళ్ల కుమారుడు ఎలీషా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న భరోసా ఫౌండేషన్ నిజ నిర్ధారణ చేసి భరోసా కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల సహకారంతో రూ.30 వేలను తల్లీదండ్రులకు మంగళవారం అందజేశారు. వాగ్దేవి ట్రస్ట్ ఛైర్మన్ ఇంద్రకంటి గోపాలకృష్ణ వైద్యం నిమిత్తం రూ.10వేలు అందించారు. ఈ కార్యక్రమంలో భరోసా సంస్థ వ్యవస్థాపకుడు శేషారెడ్డి, ప్రెసిడెంట్ జివిఎస్ఎన్.సతీష్, సభ్యులు నాగబాబు, జగన్, వినయ్ పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్
నగదు, నగలు స్వాధీనం..

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల చోరీ కేసులో మంగళవారం పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసి, నగదు, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. సిఐ సిహెచ్.విద్యా సాగర్ తెలిపిన వివరాల ప్రకారం .. చొప్పెల్లకు చెందిన విశ్వనాథం వీరభద్రరావు ఇంట్లో నవంబర్ 26న రూ.3 లక్షల నగదు, 48 గ్రాముల బంగారు ఆభరణాలు (నెక్లెస్) గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించుకుని పోయారన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆలమూరు ఎస్ఐ ఎం.అశోక్ కేసు నమోదు చేశారు. ఈ కేసుపై ప్రత్యేక పోలీస్ బందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు. ఈ కేసులో వీరభద్రరావు సమీప బంధువులపై అనుమానం రావడంతో దర్యాప్తు చేశామన్నారు. ఈ క్రమంలో మంగళవారం చొప్పెల్ల వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న కడియం మండలం రావులపాలెంకు చెందిన తమ్మ వినోద్కుమార్, అదే గ్రామానికి చెందిన ఏలూరు పవన్కుమార్లను నిలదీయడంతో ఈ నేరం తామే చేసినట్లు అంగీకరించారు. దీంతో వారిని అరెస్టు చేసి, దొంగిలించబడిన రూ.3 లక్షల నగదు, 48 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీన పరుచుకున్నట్లు సిఐ విద్యాసాగర్ తెలిపారు. అతి తక్కువ కాలంలో ఈ కేసును చేదించిన రావులపాలెం సిఐ విద్యాసాగర్, ఆలమూరు ఎస్ఐ ఎం.అశోక్, ఇన్ఛార్జి ఎస్ఐ ఎస్.రాము, సిబ్బంది ఎస్.బ్లేస్సన్, పి.గంగాధర్, బి.నెహ్రూ, బి.శ్రీనివాసు, సిహెచ్.దుర్గాప్రసాద్లను జిల్లా ఎస్పి బి.కష్ణారావు, కొత్తపేట డిఎస్పి వై.గోవిందరావు అభినందించారు.

ఇద్దరిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మద్యం మత్తులో ఇష్టానుసారంగా వాహనాలను నడుపుతున్న ఇద్దరు వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాలు ప్రకారం.. మండలంలోని లొల్ల గ్రామంలో ఇద్దరు వ్యక్తులు మంగళవారం మద్యం తాగి వాహనాలు నడుపుతున్నారు. వీరిద్దరినీ అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు..

వివాహిత అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వివహిత అదృశ్యమైన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం...మండలంలోని ర్యాలీ గ్రామానికి చెందిన పల్లేటి జమునరాణికి వివాహమైంది. ముగ్గురు పిల్లలు సంతానం, భర్త సత్యనారాయణ ఆటోడ్రైవర్గా పనిచేస్తూ భార్య పిల్లలను పోషించుకుంటున్నాడు. ఇటీవల కాలంలో భార్యాభర్తలకు మనస్పర్థలు ఏర్పడడంతో గత నెల 26న ఇంటి నుంచి ఆమె ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయింది. భర్త సత్యనారాయణ మరియు కుటుంబ సభ్యులు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు బంధువుల ఇంటి వద్ద వెతికినప్పటికీ ఆమె ఆచూకీ తెలియలేదు. దీంతో మంగళవారం స్థానిక స్టేషన్లో ఆమె భర్త సత్యనారాయణ ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్ రాము తెలిపారు.

800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని జె.తిమ్మాపురంలో మంగళవారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ అర్జున్రావు తెలిపారు. అలాగే నీలాద్రి రావు పేట గ్రామంలో నిర్వహించిన దాడుల్లో 9 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని మహిళను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్లో జరిమానాలు

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేటలో మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 17 మందిని అదుపులోకి తీసకుని కోర్టులో హాజరుపర్చగా వీరిలో 13 మందికి ఒక్కొక్కరికీ రూ.10 వేలు చొప్పున న్యాయమూర్తి జరిమానా విధించారని సిఐ వైఆర్కె.శ్రీనివాస్ తెలిపారు. అలాగే ముగ్గురికి 7 రోజులు, ఒకనికి 2 రోజులు జైలు శిక్షను విధించినట్లు తెలిపారు.

చోరీ కేసులో నిందితుని అరెస్ట్

ప్రజాశక్తి - మామిడికుదురు

స్థానిక బండారు వారి వీధిలో బంగారు గొలుసు చోరీ కేసులో నిందితుడు కల్వ కొలను హేమంత కుమార్ను అరెస్టు చేశామని నగరం ఎస్ఐ చైతన్యకుమార్ మంగళవారం తెలిపారు బాధితురాలు అడబాల శేషకుమారి ఫిర్యాదు మేరకు గత నెల 29న కేసు నమోదు చేశామన్నారు. దగ్గర బంధువైన నిందితుడు పెనుమలూరు మండలం తాడిగడపకు చెందినవాడని, రెండవ నిందితుడి కోసం గాలింపు చేయుచున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉపాధ్యాయునిపై కేసు నమోదు

ప్రజాశక్తి - పి.గన్నవరం

నాగులంక ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులు పట్ల అసభ్యకర ప్రవర్తన లైంగిక దాడికి పాల్పడుతున్న ఉపాధ్యాయుడికి విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. పొన్నమండ గ్రామానికి చెందిన కీచక ఉపాధ్యాయుడు పిండి శ్రీనివాస్ విద్యార్థినులకు సెల్ఫోన్లో అసభ్యకర చిత్రాలు చూపిస్తూ అసభ్య ప్రవర్తనను స్కూల్లో పనిచేస్తున్న ఆయా గమనించి స్థానికులకు తెలిపింది. దీంతో వారు ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు. పి.గన్నవరం సిఐ ఆర్.భీమరాజు పర్యవేక్షణలో అంబాజీపేట ఎస్ఐ కె.చిరంజీవి ఉపాధ్యాయుడిని స్టేషన్కు తరలించారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. కొత్తపేట డిఎస్పి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - రాజానగరం

మండలంలోని నరేంద్రపురంలో మంగళవారం పొలంలో దమ్ము చేస్తుండగా ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ వెలుగుల శివ(31) మృతి చెందాడు. అతనికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ మనోహర్ పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

పోర్టులో చట్ట వ్యతిరేక కార్యక్రమాలు తగవు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ పోర్టులో చట్ట వ్యతిరేక కార్యక్రమాలను దూరంగా ఉండాలని కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక కస్టమ్స్ కార్యాలయంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేని పిడిఎస్ బియ్యాన్ని రవాణా చేయకుండా ఎగుమతి, దిగుమతి దారులు, ఛాంబర్ ప్రతినిధులు, ఏజెంట్లు వ్యాపారులు, సహకరించాలని అన్నారు. 24 గంటలు పనిచేసేలా ఒక చెక్ పోస్టును ఏర్పాటు చేశామని అక్రమ వివిధ వాహనాల ద్వారా సరఫరా అయ్యే సరుకులు పౌరసరఫరాల శాఖ నుంచి నిరభ్యంతర పత్రం, బిల్లులు తీసుకున్న తర్వాత ఎగుమతికి అనుమతించేలా చర్యలు చేపడతామన్నారు. దీనికి వ్యాపారులు సహకరించాలని కోరారు. జిల్లా రైస్ ఎగుమతి దారుల సంఘం అధ్యక్షుడు బి.వి.కృష్ణారావు, స్టీవ్ డోర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదం మహేష్ మాట్లాడుతూ కొంత కాలం పాటు ప్రభుత్వం నిబంధనలను అనుసరించి తాము తెల్ల బియ్యం ఎగుమతి దూరంగా ఉంటున్నారు. ఈ సమావేశంలో కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్ జి.రామకృష్ణరావు యాదవ్, అసిస్టెంట్ కమిషనర్ ఎం రవికుమార్, ఎసిసి జిఎస్ఆర్ నాయుడు, కాకినాడ ప్రివెంటివ్ ఎసిసి బి మహేష్ బాబు, ఎంకరేజ్ పోర్ట్ ఆఫీసర్ ధర్మశాస్త్ర, మెరైన్ సిఐ టి రామ్మోహన్ రెడ్డి, ఏపీఎస్పీఎఫ్ సిఐ జి శ్రీధర్, కోకనాడ ఛాంబర్ చైర్మన్ వివి రాఘవులు, కాకినాడ జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ రామకష్ణ, స్టీవ్డోర్స్, కస్టమ్స్ ఏజెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఎగుమతిదారులు

ఇతర వాహనాలు రాకుండా చేస్తే చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడను పోర్టుకు ఇతర వాహనాలు రాకుండా ఎవరైనా నిరోధిస్తే కేసులు తప్పవని ఆర్డిఒ ఎస్.మల్లిబాబు హెచ్చరించారు. మంగళవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో పోర్టు కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వివిధ రంగాలకు చెరందిన ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోర్టు కేంద్రంగా అనేక వ్యాపారాలు జరుగుతున్నాయని, వేలాది కార్మికులు ఉపాధి పొందుతున్నారని అన్నారు. వారికి ఎటువంటి నష్టం వాటిల్లికుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపిఎస్ ఆర్.సుస్మిత, డిఎస్పి రఘువీర్ విష్ణు, డిటిసి మురళీకృష్ణ, పరిశ్రమల శాఖ జిఎం సిహెచ్.గణపతి ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డిఒ మల్లిబాబు

జోరుగా టిడిపి సభ్యత్వాల నమోదు

ప్రజాశక్తి - సామర్లకోట, గండేపల్లి

పట్టణంలో టిడిపి సభ్యత్వాలను 10 వేలు లక్ష్యమని పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్ అన్నారు. మంగళవారం 13వ వార్డులో కాళ్ళ రవీంద్ర ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ పట్టణంలో 10వేల సభ్యత్వం చేయించాలని లక్ష్యంగా పెట్టుకుని, ఇప్పటి వరకూ 6200 సభ్యత్వాలు పూర్తి చేసినట్లు తెలిపారు. సంక్రాంతి పండుగలోగా 10వేల సభ్యత్వాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షులు, ఇన్ఛార్జ్, నాయకులను వారు అభినందించారు. అలాగే గండేపల్లి మండలం మల్లేపల్లిలో జరిగిన కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పోతుల మోహనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటి వరకూ మండలంలో 6600 సభ్యత్వాలు నమోదు అయ్యాయని అన్నారు. ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్కుమార్ నాయకత్వంలో సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. టిడిపి సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల ప్రమాద బీమా వస్తుందన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లి సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి క్లస్టర్ ఇన్చార్జ్ బొల్లంరెడ్డి రామకృష్ణ,గ్రామ టిడిపి అధ్యక్షులు తెలగారెడ్డి భద్రరావు, నాయకులు తలారి బాబురావు, కలిమి శ్రీను, నరం ప్రసాద్, కలిమి నాగేశ్వరరావు, చిక్కాల బ్రహ్మం, బలిరెడ్డి కృష్ణార్జున్ పాల్గొన్నారు.



సామర్లకోటలో సభ్యత్వాల నమోదు

విద్యాసామగ్రి అందజేత



దాతలు సత్య ప్రసాద్, శ్రీనివాస్లను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని వాలు తిమ్మాపురం ప్రభుత్వ పాఠశాలకు దాతలు విద్యా సామాగ్రిని అందజేశారు. మంగళవారం జరిగిన ఈ కార ్యక్రమంలో దాతలు, శ్రీలలితా ఇండస్ట్రీస్ అధినేతలు మట్టే సత్యప్రసాద్, మట్టే శ్రీనుబాబు పాల్గొని కంప్యూటర్, జిరాక్స్ మిషన్, కుర్చీలు, బల్లలు, మినరల్ వాటర్ మిషన్లను అందచేయటమే కాకుండా పాఠశాల పరిసరాలన్నీ పరిశుభ్రం చేయించారు. ఈ సందర్భంగా హెచ్ఎం పిబిఎస్.తేజ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి శ్రీలలితా ఇండస్ట్రీస్ అధినేతలు ఎన్నో సేవలు అందిస్తున్నారన్నారు. ఇప్పటికే విద్యార్థులు భోజనం చేసేందుకు అవసరమైన షెడ్డును నిర్మించారన్నారు. ఈ సందర్భంగా దాతలను సత్కరించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ సైనం బుల్లెమ్మ, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పోలింగ్ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

టీచర్స్ ఎంఎల్సి ఎన్నికల పోలింగ్ను విజయవంతంగా నిర్వర్తించాలని ఆర్డిఒ శ్రీరమణి అన్నారు. మంగళవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో టీచర్స్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లుపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, తుది ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూట్ -1లో పెద్దాపురం, గండేపల్లి, జగ్గంపేట, ఏలేశ్వరం మండలాలు, రూట్-2లో తొండంగి, తుని, కోటనందూరు మండలాలు, రూట్ -3లో కిర్లంపూడి, ప్రత్తిపాడు, శంకవరం, రౌతులపూడి మండలాలు ఉన్నాయన్నారు. సిబ్బంది అందరూ సమన్వయంతో సజావుగా, విజయవంతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డిఒ శ్రీరమణి

మేరీమాత మహోత్సవానికి పాదయాత్ర

ప్రజాశక్తి - గొల్లప్రోల

పట్టణంలోని ఆర్సిఎం దేవాలయం సంఘస్తులు విశాఖపట్నం మేరీమాత మహోత్సవానికి చేపట్టిన 40 రోజుల దీక్ష సందర్భంగా మంగళవారం పాదయాత్రను ప్రారంభించారు. గొల్లప్రోలు నుంచి విశాఖపట్నం వరకూ పాదయాత్రగా దీక్షాపరులు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఫాదర్ జేమ్స్బాండ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతి సమాధానంతో జీవించాలనే లక్ష్యంతో దీక్షను చేపట్టిన దీక్షాపరులు విశాఖపట్నం మేరీమాత మహోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విన్సెంట్ డిపోల్ అధ్యక్షులు కె.డేవిడ్రాజు, సంఘస్తులు పాల్గొన్నారు.



పాదయాత్రగా వెళ్తున్న దీక్షాపరులు

జనసేన కోటాను దక్కించుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

నీటి సంఘాల ఎన్నికల్లో జనసేన కోటాను దక్కించుకోవాల్సిన అవసరం ఉందని జనసేన నాయకులు అన్నారు. మంగళవారం పి.మల్లవరంలోని డిజిబి కళ్యాణ మండపంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు అత్తిలి బాబూరావు అధ్యక్షతన మండల పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు విళ్ళ వీర మాట్లాడుతూ మండలంలో 6 నీటి సంఘాల్లో ఒక అధ్యక్ష, రెండు ఉపాధ్యక్ష పదవులను జనసేనకు కేటాయిస్తామని ఎంఎల్ఎ హామీ ఇచ్చారని అన్నారు. అయితే పటవల నీటి సంఘం మండలంలోనే ఉన్నందున మరో అధ్యక్ష పదవిని కేటాయించేలా డిమాండ్ చేయాలన్నారు. మూడు మండలాల అధ్యక్షులతో సంప్రదించి ఒక డిసి ఛైర్మన్ పదవి కూడా కోరాలనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. పి.మల్లవరం, నీలపల్లి, లచ్చి పాలెం అధ్యక్ష పదవుల్లో రెండు దక్కించుకోవాలని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ముమ్మిడివరం ఎఎంసి ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, సర్పంచ్ పుణ్యమంతుల సూరిబాబు, ముత్యాల జయలక్ష్మి, విఆర్ఎస్సి.ప్రసాద్, పి. సూర్యప్రకాశరావు, చిక్కం రామచంద్రుడు, సత్యనారాయణ,నాగేశ్వరరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ మండల అధ్యక్షుడు బాబూరావు

నీటి సంఘాల ఎన్నిక ఏకగ్రీవానికి కృషి

ప్రజాశక్తి - పెద్దాపురం

నియోజకవర్గ పరిధిలో నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం అయ్యేందుకు కూటమి నాయకులు కలిసికట్టుగా కృషి చేయాలని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నీటి సంఘాల ఎన్నికలపై నియోజకవర్గస్థాయి టిడిపి నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమ నాయకులందరూ ఆయా నీటి సంఘాల పరిధిలో సమన్వయంతో ఏకగ్రీవం అయ్యేందుకు కృషి చేయాలన్నారు. జనసేన, బిజెపి నాయకులతో చర్చించి నీటి సంఘాలన్నీ ఏకగ్రీవం చేయాలన్నారు. నీటి సంఘాల కమిటీల్లో కూటమి సభ్యులందరికీ ప్రాతినిధ్య ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు రాజా సూరిబాబు రాజు, కుమారస్వామి, మండల అధ్యక్షులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు, తోటకూర శ్రీనివాస్, టిడిపి పట్టణ అధ్యక్షులు రంది సత్యనారాయణ, నూనె రామారావు పాల్గొన్నారు.

ఘనంగా యువ ఉత్సవ్

ప్రజాశక్తి - యానాం

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రారంభించారు. ముగింపు వేడుకల్లో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోయెట్రీ, స్పీచ్, సైన్స్ ఎగ్జిబిషన్, కల్చరల్ గ్రూప్ డాన్స్, మొబైల్ ఫోటోగ్రఫీ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు మల్లాడి కృష్ణారావు చేతు ల మీదుగా బహుమతు లు ప్రధానం చేశారు. ఈ కార్య క్రమంలో ఇన్ఛార్జ్ పరిపాల నాధికారి భాస్కర్ రెడ్డి, ఐటిఐ ప్రిన్సిపల్ కృష్ణసుధాకర్, జిల్లా యువజన అధికారి గోపి పాల్గొన్నారు.

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం చొల్లంగి వద్ద ఒక లారీలో ఉన్న 30 టన్నుల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపారు. చొల్లంగి గోడౌన్స్ సమీపంలో 216 జాతీయ రహదారిపై ఉన్న లారీని సివిల్ సప్లై అధికారులు తనిఖీలు నిర్వహించగా లారీలో 30 టన్నుల పిడిఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. లారీ డ్రైవర్ ఎర్నేని కరుణాకర్ను పోలీసులు అరెస్టు చేశారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నుంచి చొల్లంగి గోడౌన్స్కు ఈ లారీ వచ్చినట్లు గుర్తించారు.

విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట శివారు కాకినాడ వెళ్లే రోడ్లో మంగళవారం ఎదురెదురుగా బైకులు ఢీకొని ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. రామవరం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు కాకినాడ పిఆర్ కళాశాలకు బైకుపై వెళ్తుండగా అదే మార్గంలో కాట్రవులపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి బైక్పై బెండకాయల బస్తా లోడుతో వస్తుండగా ఎదురెదురుగా ఢీకొట్టుకున్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్లో జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి - సామర్లకోట

సైబర్ నేరాలు, జెండర్ వివక్షపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం స్థానిక ప్రగతి కళాశాల, జిల్లా మహిళా సాధికార సంస్థ ఆధ్వర్యంలో టిటిడిసి శిక్షణా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో సైబర్ నేరాలపైనా, బాలికలకు జెండర్ వివక్ష, మహిళా రక్షణ చట్టాలపై సిసిఎస్ సిఐ అంకబాబు వివరించారు. ఈ కార్య క్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు, హెచ్సి రాజు, జెడిఎం కిరణ్, ప్రగతి కళాశాల ఎఒ సత్యనారాయణ, శిక్షణా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - కాజులూరు

వాహనదారులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎస్ఐ మోహన్కుమార్ తెలిపారు. మంగళవారం గొల్లపాలెంలో ఎంఎల్సి ఎన్నికలను పురస్కరించుకుని వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ను తప్పక ధరించాలన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు చేశామన్నారు.

పార్టీని బలోపేతం చేస్తాం: ముదునూరి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వైసిపి సమన్వయకర్తగా నియమితులైన ముద్రగడ గిరిబాబు నాయకత్వంలో పార్టీని బలోపేతం చేస్తామని వైసిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. మంగళవారం ఆయన పలు గ్రామాల్లో పర్యటించిన ఆయన ముద్రగడ పద్మనాభం సూచనలతో నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు, కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టేందుకు నాయకులు, కార్యకర్తలు కష్టపడాలని అన్నారు.